www.citytimesnews.com

# సిటీ టైమ్స్

తెలుగు దినపత్రిక

Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad

సంపుటి - 25 | సంచిక - 385 | హైదరాబాద్ | ఆదివారం | తేదీ: 20.07.2025 | పేజీలు 8 | వెల రూ.3 | epaper.citytimesdaily.com

## హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణ స్వీకారం



5లో..

## జూరాలకు వరద

23 గేట్లు ఎత్తి దిగువకు నీళ్లు



2లో..

## ఇయ్యాల్టి ముచ్చట

బోనం ఊరేగింపు... గౌరవంగా మౌనం పాటించాలి!
బీరు, బూతు పాటలతో అమ్మవార్ని అవమానించకండి!
పిల్లల ముందు పూజలా జరుపాలి... ప్రదర్శనలా కాదు!
ధర్మం బతికే ఉత్సవం కావాలి... లేని పాలన మాత్రం కేసులకైనా సిద్ధం కావాలి!



వడ్ల శ్రీనివాస్ (పోలీస్ అధికారి)

## నేడే బోనాల జాతర తుది ఘట్టం



- పోతురాజులు ఊగితే... ఊరంతా ఉలికిపాటే!
- ఆషాఢంలో చివరి వారం
- బోనాలతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం
- జానపద జాతరకు సిద్ధమైన భాగ్యనగరం



**హైదరాబాద్, సిటీ టైమ్స్:**
తెలంగాణ సాంస్కృతిక పండుగల్లో బోనాలకు ఉన్న ప్రత్యేక స్థానం చెప్పాల్సిన అవసరం లేదు. ఆషాఢ మాసం చివరి వారంలో లాల్‌దర్వాజా మహంకాళి బోనాలు జరగనున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా పండుగ శోభ తారస్థాయికి చేరింది. 4లో..



## హైదరాబాద్ వాసులరా..

# బీ అలర్ట్

- పలు ప్రాంతాల్లో భారీ వర్షం
- శనివారం కుండపోత.. లోతట్టు ప్రాంతాలు జలమయం
- అలర్ట్‌గా ఉండాలని మంత్రి పొన్నం వెల్లడి

6లో..

**హైదరాబాద్, సిటీ టైమ్స్**
హైదరాబాద్ నగరంలో కుండపోత వర్షం కురుస్తోంది. మధ్యాహ్నం తర్వాత పూర్తిగా వాతావరణం మారిపోగా... భారీ వర్షం పడింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, టోలిచౌకి, దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్, హయత్ నగర్, నాగోల్, ఉప్పల్, ఉస్మానియా యూనివర్సిటీ, విద్యానగర్ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వాన కురుస్తోంది. అంతేకాకుండా నగర శివారు ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. భారీ వర్షంతో రహదారులన్నీ జలమయం అయ్యాయి. రోడ్లపై వరద నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మెహదీపట్నం రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్ కావటంతో... నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. జూబ్లీహిల్స్ అపోలో రోడ్డులోనూ ఇదే పరిస్థితి ఉంది.

## కులగణన డేటా మాత్రమే కాదు..

# హెల్త్ చెకప్



## బీసీల అభ్యున్నతికి కులగణన: సీఎం రేవంత్‌రెడ్డి

- 300 పేజీల నివేదిక ప్రభుత్వానికి సమర్పణ
- నిపుణుల కమిటీ ఎంసీహెచ్ఆర్డీలో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ
- కొత్త పాలసీలు తీసుకొచ్చేందుకు ఎంతో దోహదం
- ప్రభుత్వ విధానాలు మెరుగుపర్చడంలో కీలక పాత్ర
- కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయాలు

6లో..




**హైదరాబాద్, సిటీ టైమ్స్**
రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్ఆర్డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది.

## 2026లో ఉత్పత్తి ప్రారంభం

- కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో
- రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన
- వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ
- ప్రధాని మోదీ నెరవేర్చారని కామెంట్

2లో..



**హైదరాబాద్, సిటీ టైమ్స్**
కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు.

## షేక్ హ్యాండ్స్ ఇవ్వొద్దు

- తెలంగాణ ఆరోగ్యశాఖ అలర్ట్
- కీలక హెచ్చరికలు జారీ
- రానున్న ఐదు రోజులు భారీ వర్షా లు
- వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

6లో..



**హైదరాబాద్, సిటీ టైమ్స్**
తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు భారీ వర్షా లు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో.. వైద్య ఆరోగ్యశాఖ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కీలక సూచనలు జారీ చేసింది. వర్షా కాలంలో తలెత్తే ఆరోగ్య సమస్యలు, అంటువ్యాధుల వ్యాప్తిని నివారించడానికి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరింది.




## ఏసీబీకి చిక్కిన డిప్యూటీ తహశీల్దార్



2లో..

## రేవంత్ వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి ఫైర్

- రాబోయే పదేండ్లు నేనే సీఎం అన్న రేవంత్
- అలా ప్రకటించుకోవడం సరికాదు
- పార్టీ విధానాలకు వ్యతిరేకమని కామెంట్

2లో..

## మాల్దీవులకు ప్రధాని మోదీ



2లో..

## ఏసీబీకి చిక్కిన డిప్యూటీ తహశీల్దార్

- పాస్ బుక్ కోసం రూ. 2 లక్షలు డిమాండ్
- సిద్దిపేట జిల్లాలో డిప్యూటీ తహశీల్దార్ భవాని
- ములుగు మండల తహసీల్ ఆఫీస్‌లో వర్క్



### దరఖాస్తును ప్రాసెస్ చేసేందుకు లంచం ఏసీబీని ఆశ్రయించిన రైతు

**సిద్దిపేట, సిటీ టైమ్స్**

అవినీతి అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది తెలంగాణ ఏసీబీ. రాష్ట్రవ్యాప్తంగానూ దాడులు నిర్వహిస్తోంది. ఇప్పటికే చాలా మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొగా... తాజాగా డిప్యూటీ తహసీల్దార్ చిక్కారు. ఈ ఘటన సిద్ధిపేట జిల్లాలో వెలుగు చూసింది. ఏసీబీ అధికారులు విడుదల చేసిన ప్రకటన ప్రకారం...ములుగు మండల తహశీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహశీల్దార్ యెలగందుల భవాని పని చేస్తున్నారు. అయితే ఓ రైతు పాస్ పుస్తకం కోసం పెట్టుకున్న దరఖాస్తును ప్రాసెస్ చేసేందుకు రూ. 2 లక్షలు డిమాండ్ చేసింది. ఇవ్వలేని స్థితిలో ఉన్న బాధితుడు... ఏసీబీని ఆశ్రయించినట్లు అధికారులు వెల్లడించారు.
ఒకవేళ ఏ ప్రభుత్వాధికారి, సిబ్బంది అయినా లంచం అడిగినట్లయితే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని కోరారు. అవినీతినిరోధకశాఖ "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయాలని తెలిపారు. అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన "వాట్సాప్ ( 9440446106), ఫేస్ బుక్ (Telangana ACB), ఎక్స్ (@TelanganaACB) లేదా వెబ్ సైట్ ( https://acb.telangana.gov.in ) ద్వారా కూడా సంప్రదించవచ్చని సూచించారు. ఫిర్యాదుధారుల / బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడునని స్పష్టం చేశారు.

# ఇకపై స్ట్రీట్ ఫైట్ కాదు.. స్ట్రయిట్ ఫైటే

- కార్యకర్తలకు కచ్చితంగా అండగా ఉంటా
- ఎంపీ ఈటల రాజేందర్
- హుజురాబాద్ ఓటమిపై బండి వ్యాఖ్యలు
- గట్టి కౌంటర్ ఇచ్చిన ఈటల రాజేందర్
- కొందరి వల్ల బీజేపీకి ఓట్లు తగ్గాయి





**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణ బీజేపీలో బండి సంజయ్ వర్సెస్ ఈటెల వ్యవహారం రోజురోజుకు ముదురుతోంది. ఒకరి మీద మరొకరు బాహాబాహీగా విమర్శలు చేసుకుంటున్నారు. వైఎస్సార్, కేసీఆర్ లాంటోళ్లతోనే కొట్లాడానని.. తానెవ్వరికీ భయపడేదే లేదు అంటూ ఈటెల రాజేందర్ అన్నారు. హుజురాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఈటెల శనివారం కౌంటర్ ఇచ్చారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఈరోజు తన నివాసంలో కార్యకర్తలతో మాట్లాడారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా చాలా మంది పనిచేశారని, కేవలం ఇక్కడ మాత్రమే ఓట్లు తగ్గాయని బండి సంజయ్ ఇటీవల వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో శామీర్‌పేటలోని ఈటెల ఇంటికి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వారిని ఉద్దేశించి ఈటెల మాట్లాడుతూ ఇక నుంచి స్ట్రయిట్ ఫైటే ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉందన్నారు.
రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలు దాటి తాను ఈ స్థాయికి ఎదిగానని ఈటెల రాజేందర్ అన్నారు. కేసీఆర్ ఆ రోజు కూడా తన విషయంలో అవమానించారని.. కానీ హుజూరాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారన్నారు. తన పక్షాన నిలిచిన కార్యకర్తలను కూడా తాను కాపాడుకుంటానని ఈ సందర్భంగా ఆయన మాటిచ్చారు. హుజూరాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని, దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి వచ్చి దేశ ప్రధాని నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఈటెల గుర్తు చేశారు. శత్రువుతో అయినా కొట్లాడొచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకునే వారితో పోరాడలేమంటూ బండిని ఉద్దేశిస్తూ విమర్శలు చేశారు. బీజేపీ అన్ని రకాల అంశాలను పరిగణనలోకి తీసుకుంటారని తాను ఈ పార్టీలోకి వచ్చానని చెప్పారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని, తనకు తెలియని వారే లేరన్నారు. వీరుడు ఎక్కడా భయపడడని.. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని, ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అంటూ విమర్శించారు. హుజూరాబాద్ గడ్డ మీద తన అనుచరులు ఉంటారని.. సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని చెప్పారు. ప్రధాని మోదీ వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తారని.. మనమంతా దేశం కోసం, ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## రేవంత్ వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి ఫైర్

- రాబోయే పదేండ్లు నేనే సీఎం అన్న రేవంత్
- అలా ప్రకటించుకోవడం సరికాదు
- పార్టీ విధానాలకు వ్యతిరేకమని కామెంట్
- ఇలాంటి కామెంట్లు కార్యకర్తలు సహించరు





**హైదరాబాద్, సిటీ టైమ్స్**

రాబోయే పదేండ్లూ నేనే ముఖ్యమంత్రిని అంటూ రేవంత్ రెడ్డి ప్రకటించుకోవడాన్ని మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. అలా ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకమని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అలాంటి ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరని ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి గారు ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్ ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరు.' అంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి ట్వీట్ చేశారు. మరో పదేండ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటుందని, మళ్లీ తానే ముఖ్యమంత్రిని అవుతానని రేవంత్ రెడ్డి తరచూ ప్రకటించుకుంటున్న విషయం తెలిసిందే. ఆయన తరచూ ఇలాంటి వ్యాఖ్యలపై సొంత పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే తాజా మంత్రివర్గ విస్తరణలో పదవి దక్కకపోవడంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీపై ఆగ్రహంతో ఉన్నారు. తనదారి తాను చూసుకుంటానని ఇటీవల బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిని తానేనంటూ చేసిన వ్యాఖ్యలపై ఫైర్అయ్యారు.

**20 ఏండ్లు నేనే సీఎం**

'కేసీఆర్ నీ గుండెల మీద రాసుకో.. 2024 నుంచి 2034 వరకు పాలమూరు బిడ్డ.. తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటాడు..పాలమూరు నుంచి ప్రజాప్రభుత్వాన్ని నడుపుతాడు.. పాలమూరు నుంచి శాసనం చేస్తా.. పాలమూరు నుంచి శాసనసభలు నడిపించే బాధ్యత నేను తీసుకుంటా..ఇది నా మాట.. నువ్వు నీ గుండెల్లో రాసుకో' అంటూ శుక్రవారం కొల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభ వేదికగా రేవంత్‌రెడ్డి పగటి కలలుకన్నారు.

# సర్వేల సర్కార్.. సర్వర్లు బేజార్





**హైదరాబాద్, సిటీటైమ్స్:**

తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సర్వేల సర్కార్ అని కొత్తగా నామకరణం చేస్తున్నారు క్షేత్ర స్థాయి సిబ్బంది. ప్రజాపాలన అంటే కేవలం సంక్షేమ పథకాలను అమలు చేయడమేనా..? మిగిలిన పరిపాలన పట్టించుకోవద్దా? అనే కోణంలో విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇందిరమ్మ రాజ్యంలో ఇదేమి లొల్లి? ఇదే పనికి మళ్లీ మకాం వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై మరోసారి సర్వే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీ కార్యదర్శులు మళ్లీ గ్రామాల బాట పడుతున్నారు. ''ఇదే పని తిరిగి చేయాలా? ఇంకా పనులే లేవా?'' అంటూ మండిపడుతున్నారు.
ప్రధానమంత్రి ఆవాస్ యోజన-ప్లస్ యాప్‌లో కేంద్రం వాటా కలిగిన ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలు నమోదు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ఉత్తర్వులు చెప్పాయి. దీంతో పాత వివరాలను మళ్లీ తెచ్చి, ముఖచిత్రంతో సహా అప్లోడ్ చేయాల్సి రావడంతో అధికారులు నానా బాదలు పడుతున్నారు.

**ప్రతి ఇంటి వద్దే సమస్యలు**

గ్రామాల్లో ఇంటి వద్ద లబ్ధిదారుల ఫోటోలు తీసేందుకు వెళ్లిన కార్యదర్శులకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. లబ్ధిదారులు ఇంట్లో లేకపోవడం, లేదా బయోమెట్రిక్ మిస్‌మ్యాచ్, ఆధార్ మ్యాపింగ్ లోపాలు... ఇలా ఒక్కొక్కటి ఒక తలపోటు. ''ఒక్కో ఇంటికి రెండుసార్లు వెళ్లాల్సి వస్తోంది. పాత సెల్‌ఫోన్లు యాప్‌ను మద్దతు ఇవ్వడం లేదు. ఇంటర్నెట్ సమస్య వేరు'' అని ఓ కార్యదర్శి వాపోతున్నాడు.

### ఆరు పదుల ప్రశ్నలు – ఒకే వాడి మెడపై భారం

ప్రతి లబ్ధిదారుకు దాదాపు 60 వివరాలను నమోదు చేయాల్సి ఉంది. పేరు, ఆధార్, బ్యాంకు ఖాతా, కుటుంబ వివరాలు, మండలం, జిల్లా, రాష్ట్రం... ఇలా అన్ని వివరాలు సమకూర్చాల్సి రావడంతో కార్యదర్శులపై మళ్ళీ పనుల భారం పడింది. ఒక్కో డేటా నమోదు చేయడంలో సాంకేతిక సమస్యలతో వారం దాటి పోతోంది.

### ఇందిరమ్మ రాజ్యంలో సర్వేలకు బ్రేక్ ఉండదా?

ఇప్పటికీ ఇదే తంతుతో అధికారులు వేగం పడుతున్నారు. "ఒకసారి డేటా ఇచ్చాం. ఇప్పుడు మళ్లీ ఎందుకు? ఇదంతా పైకప్పల్లో నిర్లక్ష్యమే" అని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి నిరంతర సర్వేల పేరుతో కనీస వసతులే లేని గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులకు ఇది తల దించుకునే స్థితి అని స్థానిక సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు పైలట్ ప్రాజెక్టు పేరుతో సర్వేలు చేశారు. అది విజయవంతమైందని ప్రశంసలు అందుకున్నారు. ఆ తరువాత పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లకు సర్వేలు పూర్తి చేయడం, తొలి లబ్దిదారుల జాబితాలు సిద్ధం చేసి మంజూరు పత్రాలు అందజేసిన తరువాత మరోసారి సర్వేలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు రావడంతో ఇక సర్వేలకు బ్రేక్ పడదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## జూరాలకు వరద

- 23 గేట్లు ఎత్తి దిగువకు నీళ్లు
- ఇన్ ఫ్లో 1.15 లక్షల క్యూసెక్కులు
- ఔట్ ఫ్లో 1.22 లక్షల క్యూసెక్కులు
- స్పిల్ వే ద్వారా మరో 89వేల క్యూసెక్కులు
- విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,749 క్యూసెక్కులు

**జూరాల, సిటీ టైమ్స్**

జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో అధికారులు ప్రాజెక్టు 23 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.22 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తున్నది. ఇందులో స్పిల్‌వే ద్వారా 89,976 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,749 క్యూసెక్కులు, నెట్టెంపాటు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌కు 1400 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. ఇక జూరాల ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 318.51 మీటర్లు కాగా ప్రస్తుతం 317.420 మీటర్లు ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గాను ఇప్పుడు 7.498 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.



## ఓరుగల్లు కల సాకారమైంది

- అభివృద్ధికి 3 యూనిట్లు: కిషన్ రెడ్డి హామీ
- మోడీ గ్యారంటీ తప్పకుండా నెరవేరుతుంది

**కాజీపేట, సిటీ టైమ్స్**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతమిచ్చే ప్రాజెక్టులను ప్రకటించింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వరంగల్, ఖాజీపేట అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, "40 ఏళ్ల ఓరుగల్లు వాసుల కలను సాకారం చేశాం. వ్యాగన్ తయారీ, కోచ్‌ల తయారీ, ఓవర్ హాలింగ్ కోసం మూడు యూనిట్లు మంజూరు చేశాం. దీని ద్వారా 3వేల మందికి నేరుగా ఉపాధి కలుగుతుంది. ఓరుగల్లు అభివృద్ధి కోసం కేంద్రం ఎన్నో నిధులు కేటాయించింది. మోడీ గ్యారంటీ అంటే తప్పకుండా నెరవేరుతుంది" అని అన్నారు. అలాగే, "వేయి స్తంభాల మంటపం, రింగ్ రోడ్ నిర్మాణం పూర్తి చేశాం. త్వరలో వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ కూడా వస్తుంది. మోడీ వరంగల్‌కు ఏం ఇచ్చారో వరంగల్‌కి వచ్చి చూసి మాట్లాడాలి. వరంగల్ అభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ ఎల్లప్పుడూ కమిట్మెంట్‌తో ఉంది" అని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, "ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఎన్నో ఏళ్ల కల. ప్రధానమంత్రి మోడీ ఆ కలను సాకారం చేశారు. డిసెంబర్ నాటికి సివిల్ కన్స్ట్రక్షన్ పూర్తవుతుంది. 2026లో మాన్యుఫాక్చరింగ్ ప్రారంభమవుతుంది. ఇంజన్లు, బోగీలు, మెట్రో ట్రైన్స్ తయారీ జరగనుంది. దేశంలో అతి పెద్ద మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిలుస్తుంది" అని తెలిపారు. మోడీ ప్రభుత్వం తెలంగాణలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, పరిశ్రమల విస్తరణ, రవాణా, రైల్వే సదుపాయాల మెరుగుదలకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని ఇద్దరు మంత్రులు హామీ ఇచ్చారు.



## 2026లో ఉత్పత్తి ప్రారంభం

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని.. పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. 2026లో కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్నారు. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయన్నారు. భవిష్యత్తులో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ 40 ఏళ్ల పోరాటమని చెప్పారు. ''ఇక్కడ రైల్వే వ్యాగన్లు, కోచ్‌లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను ప్రధాని మోదీ మంజూరు చేశారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నాం. వరంగల్‌కు ఇప్పటికే విమానాశ్రయం రావాల్సి ఉంది. ఎయిర్‌పోర్టుకు భూములు ఇవ్వాలని గతంలో కేసీఆర్‌ను ఎన్నోసార్లు అడిగాం. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నాం'' అని పేర్కొన్నారు.



# కుత్బుల్లాపూర్ లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**సంబంధిత అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు**

**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు 6లైన్ల రోడ్డు విస్తరణ, బాచుపల్లి ఫ్లై ఓవర్ మల్లంపేట్ ఎగ్జిట్ ఓఆర్ఆర్ నుండి బాచుపల్లి వరకు రోడ్డు విస్తరణ, కొంపల్లి నుండి బహదూరుపల్లి, గండిమైసమ్మ నుండి బాచుపల్లి వెళ్లే రహదారిలో 1.5కిమీ రోడ్డు ఫారెస్ట్ ని ఆనుకొని ఉండడం వలన ఫారెస్ట్ సంబంధించిన అనుమతుల గురించి మినిస్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సమావేశంలో మినిస్టర్ సదరు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ప్రణాళిక రూపొందించి జులై నెల ఆఖరి లోపు పనులు పూర్తి చేసుకోని సెప్టెంబర్ లో ప్రారంభించాలని సూచించారు. జీడిమెట్ల నుండి షాపూర్ వెళ్లే పైప్ లైన్ రహదారిలో షీల్డ్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి,హెచ్ఎండిఎ కమిషనర్లతో, రెవెన్యూ డివిజినల్ అండ్ జోనల్ కమీషనర్ ఆఫీసర్లతో, తహసీల్దార్ లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతమైన

# నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**



మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను అని బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ బీహార్ గల్లీ సీసాల బస్తీ ప్రధాన రహదారి, సోమయ్య నగర్ బస్తీలలో 30లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డును బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలలో మౌలిక వసతులను కల్పించడం ప్రజా ప్రతినిధులుగా మా బాధ్యత అని, గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం సోమయ్య నగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు జైహింద్, అజం, విటల్, సాజిద్, ముంతాజ్, నాని, మహమూద్, ఖయూమ్, సన్నీ, సంతోష్, లక్ష్మి నాయక్, హాజీ, వెంకటేష్, లక్ష్మయ్య, జయ కృష్ణ, సీతమ్మ, బీహార్ బస్తీ అధ్యక్షులు ముఖేష్ కుమార్ సింగ్ మరియు ఇతర సంక్షేమ సంఘం సభ్యులు, సోమయ్య నగర్ అధ్యక్షులు తోక యాదగిరి, బస్తీ వాసులు గిరి, మనోజ్, విటల్, నరసింహ రెడ్డి, నాగేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నాట్య గురువు శ్రీనివాస వరప్రసాద్ ఘన సత్కారం

**- అన్నమయ్యపురంలో సత్కరించిన డాక్టర్ శోభరాజు దంపతులు**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**



చదువుతో పాటు లలిత కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కూచిపూడి నాట్య గురువు డాక్టర్ శ్రీనివాస వరప్రసాద్ పాటి తెలిపారు. మాదాపూర్ లోని అన్నమయ్యపురంలో శనివారం కూచిపూడి నాట్య గురువు డాక్టర్ శ్రీనివాస వరప్రసాద్ పాటిని అన్నమయ్యపద కోకిల, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభరాజు దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శోభరాజు మాట్లాడుతూ.. దేశ విదేశాలలో ఉన్న వారికి ఆన్లైన్ కూచిపూడి తరగతుల ద్వారా నేర్పించడం సంతోషమన్నారు. భావితరాలకు లలిత కళల గొప్పతనాన్ని తెలుపుతూ విద్యార్థులను ఆర్థికంగా, సామాజికంగా ఎదిగే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. కూచిపూడి నాట్య గురువు డాక్టర్ శ్రీనివాస వరప్రసాద్ పాటి మాట్లాడుతూ ..గత 18 సంవత్సరాలుగా కూచిపూడి నృత్యంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు 300 మందికి పైగా శిక్షణ ఇచ్చాను అన్నారు. అందులో దాదాపు 20 మందికి పైగా గురువులుగా మారి వారు కూడా శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. తన శిష్య బృందాలతో తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీశైలం, శ్రీకాళహస్తి తదితర ప్రముఖ దేవస్థానాలలో, యూనివర్శిటీలలో, ప్రముఖ ప్రాంతాలలో స్టేజి షోలను ఇచ్చినట్టు తెలిపారు. రవీంద్రభారతిలో చేసిన గోధాకళ్యాణం (కూచిపూడి యక్షగానం) నృత్యప్రదర్శన పలువురు ప్రముఖుల ప్రశంశలను పొందినట్టు పేర్కొన్నారు. చేసిన సేవలకు గాను నిసింబిత జ్ఞానపీఠ అవార్డు. ఉగాది పురస్కార అవార్డు, గురుసామ్రాట్, అదిత్య నాట్యనంది తదితర బిరుదులను అందుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. భరతవేద ఆర్ట్ అకాడమీ ద్వారా విద్యార్థులకు శిక్షణ తరగతులను అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలని మరిన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య పురం సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు

**- ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి**
**- అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకూడదు**
**- వర్షా ల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**
**- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచనలు**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితిలో తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దు అని, ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలోని పలు డివిజన్ల లో ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల్లో పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి పర్యటించి, పరిశీలించి, సహాయక చర్యల్లో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. వాతావరణ శాఖ సూచనల మేరకు అప్రమత్తంగా ఉండాలని ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా భారీ వర్షాల కారణంగా, ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు కలిగిన, (ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ ,మంచి నీటి) వంటి సమస్యలు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాల్సిందిగా మనవి అని తెలిపారు. వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఎఈ ప్రశాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు

# అర్పించిన మాజీ సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి

**కొత్తకోట సిటీ టైమ్స్ జులై 19:**



**కొత్తకోట పట్టణ కేంద్రంలోని 6వ వార్డుకు చెందిన ఎరుకలి బాలస్వామి అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న కొత్తకోట పట్టణ మాజీ సర్పంచ్, ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు భీసం చేన్నకేశవరెడ్డి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ పదకొండవ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంచార్జీ నారమాన్ అయ్యన్న, మాజీ కౌన్సిలర్ తిరుపతయ్య, యువ నాయకులు రవి,ఎరుకలి కొండన్న తదితరులు పాల్గొన్నారు.**



## నిథిమ్ డైరెక్టర్ గా ప్రొఫెసర్ పి వెంకట రమణ బాధ్యత స్వీకరణ

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

నేషనల్ ఇంస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలి మేనేజ్మెంట్ (నిథిమ్) డైరెక్టర్ గా ప్రొఫెసర్ పి వెంకటరమణ బాధ్యతలు చేపట్టారు. శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని విభాగాల ఉద్యోగులను ఉద్దేశించి వారు ప్రసంగించారు. తాను నిథిమ్ లో భాగమైనందుకు, వారి విభిన్న పాత్రలలో క్యాంపస్ రోజువారీ పనితీరుకు దోహదపడినందుకు ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా అన్నారు. మొదటిసారిగా అధ్యాపకులు, పరిపాలన, సబార్డినేట్లు, సబ్ స్టాఫ్, సెక్యూరిటీ, తోటమాలి హౌస్ కీపింగ్ నుండి అందరు సిబ్బంది సమావేశమయ్యారు. ఇది ఒక మంచి కుటుంబ వాతావరణంతో మంచి అనుభూతినిచ్చిందన్నారు.డైరెక్టర్ గా ఈ సంస్థ అభివృద్ధి, వృద్ధి కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందుకోసం నిథిమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు ప్లాంటేషన్ డే, అంతర్జాతీయ ప్రపంచ పర్యాటక దినోత్సవం, ఫౌండేషన్ డే ,వనమహోత్సవ్ ఫ్యామిలీ డే, ఫ్యాకల్టీ రిట్రీట్, హ్యాకథాన్, మారథాన్ వాకథాన్ వంటి అనేక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామని అన్నారు. నిథిమ్ అభివృద్ధి కోసం అన్ని విభాగాలు సమిష్టిగా పనిచేస్తేనే సంస్థ విజయవంతంగా ముందుకెళ్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సిబ్బంది అధికారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో బోనాలు



**అలరించిన చిన్నారుల వేషధారణలు, నృత్యాలు**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని, బోనాల గురించి విద్యార్థులకు తెలియజేయడానికి ప్రతియేటా బోనాల ఉత్సవాలను శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ లో నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా తెలిపారు. శనివారం శేరిలింగంపల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ బి బ్లాక్ లో శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో అమ్మవారి వేషధారణంలో అలరించి అమ్మవారికి పూజలు చేస్తూ ఆటపాటలతో నృత్యాలు చేస్తూ బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు. కొండాపూర్ లోని అర్ధనారీశ్వరి దేవాలయానికి తీసుకువెళ్లి పార్వతి పరమేశ్వరుడి విశిష్ట గురించి ఉపాధ్యాయులు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుధా, అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థినీలు పాల్గొన్నారు ,

## జులై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలి




**అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ పిలుపు**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి మండల్ కౌన్సిల్, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రవ్యాప్తంగా జులై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని శేరిలింగంపల్లి ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నితీష్,ధర్మ తేజలు పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంస్థల బంద్ గురించి చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు నితీష్, ధర్మ తేజ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని, శిథిలావస్థలో ప్రభుత్వ విద్యాలయాలను నూతన నిర్మాణం చేపట్టాలని, సొంత హాస్టల్ భవనాలను నిర్మించాలని, విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో అమలు పరచాలని, 25% ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, పూర్తిస్థాయిలో ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, ఈ బందుకు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని వారు కోరారు.

## రూ. 30లక్షలు దోచుకెళ్లిన నిందితుడు అరెస్ట్

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జులై 16న రూ.30లక్షలు డిఎల్ఎఫ్ సమీపంలోని హెచ్డిఎఫ్సీ బ్యాంక్ వద్ద దోచుకెళ్లిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి డిఎల్ఎఫ్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ వద్ద తన దగ్గర నుంచి రూ.30లక్షలు దోచుకెళ్లాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు శనివారం యూసుఫ్ గూడ శ్రీరామ్ నగర్ గణపతి కాంప్లెక్స్ వద్ద నిందితుడు గంగపట్నం వెంకట రమణయ్య (రామ్ జివి)ని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ.25లక్షలు రెండు ఫోన్లు, బ్యాగ్ స్వాధీనం చేసుకున్నారు. అధిక లాభాలు వచ్చే వ్యాపారం ఉందని నమ్మించి ఓ వ్యక్తిని మోసం చేయడమే కాకుండా వారి నుంచి రూ. 30లక్షలు తస్కరించాడని విచారణలో తేలిందన్నారు. ప్రజలు మోసపూరితమైన ప్రకటనలు నమ్మవద్దని పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని పోలీసులు సూచించారు.

సిటీటైమ్స్
www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com

# సంపాదకీయం

## సభాసమయం సద్వినియోగం కావాలి!

పార్లమెంట్‌లో అధికారపక్షం, విపక్షం నిర్మాణాత్మక చర్చలు జరుపుతూ; తమ నిత్యజీవిత సమస్యలకు పరిష్కారం చూపించాలని ప్రజలు ఆశిస్తారు. అందుకోసమే తమ ప్రతినిధులను వారు చట్టసభలకు పంపుతారు. ఆ మేరకు జనం ఆకాంక్షలు నెరవేరాలంటే- రాజకీయ విభేదాలకు అతీతంగా రాజ్యసభ, లోక్‌సభ సభ్యులు దేశ విశాల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడాలి. జనజీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా సభాసమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సర్కారు ప్రతిపాదించే బిల్లుల బాగోగులను తరచిచూస్తూ, వాటిపై తమ అభిప్రాయాలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా వెల్లడించాలి. శాసన నిర్మాణ క్రతువులో ఎంపీలందరూ అలా చురుగ్గా భాగస్వాములైతేనే సరైన చట్టాలు రూపుదిద్దుకుంటాయి. ప్రభుత్వం, ప్రతిపక్షం పట్టువిడుపులతో పరస్పర సహకార ధోరణిలో వ్యవహరిస్తేనే ఎల్లుండి నుంచి ఆరంభమవుతున్న పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ఫలవంతమవుతాయి. విపక్షం లేవనెత్తే ప్రజోపయోగ అంశాలను చర్చకు స్వీకరించడంలో, ప్రశ్నలకు సూటిగా స్పష్టంగా సమాధానాలు ఇవ్వడంలో అధికారపక్షం రాజనీతిజ్ఞత కనబరచాలి. పిడివాదనలు, పసలేని విమర్శలతో భేటీలను అడ్డుకోకుండా ప్రతిపక్షం సంయమనంతో మెలగాలి. అప్పుడే ప్రజాస్వామ్య దేవాలయంగా పార్లమెంట్ ప్రతిష్ఠ తేజరిల్లుతుంది! అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న సుంకాల సమరానికి ప్రతిగా అరుదైన లోహాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. పాశ్చాత్య దేశాలకే కాదు, ఇండియా వంటి ఇతర దిగుమతిదారులకూ అది సమస్యాత్మకమైంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థకు మూలాధారాలైన క్రిటికల్ మినరల్స్‌పై బీజింగ్ గుత్తాధిపత్యాన్ని తప్పించి, సరఫరా గొలుసులను సురక్షితం చేసుకునేందుకు భారత్ సహా పలు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగా విదేశాల్లోనూ అరుదైన లోహాల అన్వేషణకు వీలుకల్పించే 'గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ)' సవరణ బిల్లు తాజా భేటీలలో పార్లమెంట్ ముందుకు రానుంది.

సులభతర వాణిజ్యానికి అవసరమైన రెండో విడత సంస్కరణలతో రూపొందించిన 'జన్‌విశ్వాస్' బిల్లునూ ప్రభుత్వం ప్రవేశపెట్టబోతోంది. క్రీడాపాలనలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతను పెంచేందుకు ఉద్దేశించిన బిల్లుతోపాటు ఇంకొన్ని కీలక శాసన ముసాయిదాలకు ఆమోదముద్ర వేయించుకునేందుకు సర్కారు సమాయత్తమవుతోంది. పహల్గాం పైశాచికకాండ, ఆపరేషన్ సిందూర్, ఇండో-పాక్ యుద్ధాన్ని తానే ఆపానన్న ట్రంప్ ప్రకటనలు, బిహార్ ఓటర్ల జాబితాల్లో సవరణలకు సంబంధించి ప్రభుత్వంపై ప్రశ్నలవర్షం కురిపించాలని ప్రతిపక్షం తలపోస్తోంది. మాటలు కట్టుతప్పి, నిరసనలు వెల్లువెత్తి యథామామూలుగా ఈసారీ సభాకాలం హరించుకుపోకూడదని జనభారతం అభిలషిస్తోంది! పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టసభలు ప్రజావాణిని వినిపించాలన్నది డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ హితవచనం. జీడీపీలో ప్రగతికి సమానంగా వృద్ధి చెందని తలసరి ఆదాయాలు, ఆహార ధాన్యాల దిగుబడులకు దీటుగా పెరగని రైతుల రాబడుల వంటివి పార్లమెంట్‌లో చర్చకొస్తే- సామాన్య జనానికి కాస్తయినా మేలు జరుగుతుంది. యువభారత భవిష్యత్తుకు భరోసానిచ్చేలా చదువులను ప్రక్షాళించడం, ఉపాధివేటలో నెగ్గుకొచ్చేలా నవతరానికి నైపుణ్యాలు మప్పడం, దేశంలో నానాటికీ విశృంఖలమవుతున్న లైంగిక నేరాలను అరికట్టడంపై ప్రజాప్రతినిధులు దృష్టిసారిస్తే యావద్దేశం హర్షిస్తుంది.

# నేడే బోనాల జాతర తుది ఘట్టం




**హైదరాబాద్, సిటీ టైమ్స్:**

తెలంగాణ సాంస్కృతిక పండుగల్లో బోనా లకు ఉన్న ప్రత్యేక స్థానం చెప్పాల్సిన అవసరం లేదు. ఆషాఢ మాసం చివరి వారంలో లాల్‌దర్వాజా మహంకాళి బోనాలు జరగనున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా పండుగ శోభ తారస్థాయికి చేరింది. ఆదివారంతో భాగ్యనగరంలోని బోనాల తుది ఘట్టం ఘనంగా జరగనుంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో జరిగిన బోనాల ఉత్సవాలు మామూలుగా రాలేదు. పోతురాజుల ఊరేగింపు, శివసత్తుల నృత్యాలు, వేపకొమ్మల ఊరేగింపులతో వీధులన్నీ కళకళలాడుతున్నాయి.

**పలహార బండ్ల సందడి... పిల్లలకు పండుగ**

బోనాల ఉత్సవాల్లో మరో ప్రధాన ఆకర్షణ పలహార బండ్ల సందడి. వీధివీధుల్లో బజ్జీలు, జిలేబీలు, చెక్కెర బూరెలు, మజ్జిగ, మిఠాయిలు అమ్మే చిన్న చిన్న బండ్లతో రచ్చ సందడి రాజసంగా ఉంటుంది. ఆదివారం ప్రధానంగా ఈ సందడి కనిపించనుండగా, కొన్ని ప్రాంతాల్లో సోమవారం వరకూ పలహార బండ్ల సంబరం కొనసాగనుంది. పిల్లలు, యువకులు ఆహ్లాదంగా గడిపే ఈ దృశ్యాలు జానపద భక్తి పునాదుల్ని గుర్తు చేస్తాయి.

**కోడిపుంజులు, మేకలతో సంప్రదాయ ప్రతిబింబం**

కొన్ని ప్రాంతాల్లో కోడిపుంజులను, మేకలను అమ్మవారికి ప్రతీకగా అలంకరించి ఊరేగింపులో తీసుకెళ్లడం మరింత జానపద రుచిని చేకూరుస్తుంది.



ఇవి బలి ఆచారాలకు ప్రతినిధిగా వ్యవహరిస్తున్నా, ఆధునిక కాలంలో భక్తి చిహ్నాలుగా మారాయి.

**అరచేతిలో అగ్ని, భుజాలపై భక్తి**

పోతురాజుల ఊగింపులు, శివసత్తుల అరచేతుల్లో అగ్ని నెత్తిన శక్తి... వీటన్నింటితో బోనాల పండుగకు మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరుతోంది. జిహెచ్ఎంసి, పోలీసు శాఖలు ట్రాఫిక్, భద్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లకు రంగంలోకి దిగాయి.

### నిజమైన శోభకే ఇప్పుడు తెరలేపనుంది

చార్మినార్, అక్కన్న మాదన్న, మాదన్నపేట, గద్దలకోన, ఫలక్‌నుమా, ఉప్పుగూడ, మలక్‌పేట, చింతల్‌బస్తీ, కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్, శేరిలింగంపల్లి తదితర ప్రాంతాల్లో ఆదివారంతో బోనాల ఉత్సవం మహోత్సవంగా జరగనుంది. మహంకాళమ్మకు భక్తులు బోనాలు సమర్పించేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి. వీధి మార్గాలన్నీ వేపపూలు, గుమ్మడికాయలతో అలంకరించబడ్డాయి. బోనం మోసే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, పసుపు కుంకుమలు పూసుకొని, తాటాకుతో నెత్తిన బోనంతో దేవాలయాలవైపు నడవడం గమనార్హం.

### భక్తి బారిన పడిన ప్రతి గడప... పండుగ వెలుగుతో తళుక్కుమంటోంది

ఇది కేవలం బోనాలు మోసే మహిళల పండుగ మాత్రమే కాదు - ఇది తెలంగాణ భక్తి, సంప్రదాయం, జీవిత పంథా. ప్రతి వీధిలోనూ, ప్రతి గడపలోనూ అమ్మవారిని ఆశ్రయించేందుకు భక్తులు నడక దూరమైనా వెళ్తున్నారు. కొన్ని దేవాలయాల్లో ఒక్కేసారి వందలాది మంది బోనాలు మోస్తుండగా, కొన్ని కుటుంబాలు ఏళ్లుగా మొక్కుల బోనాలు సమర్పించుకుంటున్నాయి. ఒకరి చేతిలో బోనం ఉన్నా, దానికి వెనక నిలిచేది కుటుంబం అంతా, ఊరంతా... అదీ గడచిన రెండు వారాలుగా కనిపిస్తున్న తెలంగాణ భావప్రపంచం. ఈ ఆదివారంతో జాతర తుది ఘట్టానికి చేరుకుంటున్నా... సోమవారం వరకూ పలుచోట్ల పలహార బండ్ల సందడి కొనసాగనుంది. కానీ బోనాల శోభ, ఆధ్యాత్మిక ఆనందం మాత్రం ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది.



# తెలంగాణ భారతీయ జనతా పార్టీలో ... ఈటల రాజేందర్ "విస్ఫోటనం"

**ఎంపీబండిసంజయ్ తో "ఢీకొనేందుకు"సిద్ధమైన "ఈటెల"**
**స్టేట్ బిజెపి అధ్యక్ష పదవి "బండి" వల్లనే రాలేదని ఆగ్రహం**
**హుజురాబాద్ ఎమ్మెల్యేగా మళ్లీ పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న "రాజేందర్"?**
**ఈటెల ఎపిసోడ్ ను సానుకూలంగా మలుచుకోవడానికి ప్రత్యర్థుల వ్యూహం?**
**ఈటలపై అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని "బండి" నిర్ణయం?**
**బండిపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న "రాజేందర్"?**
**తిరునగరి ఆంజనేయస్వామి**





**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి హుజురాబాద్**

తెలంగాణ రాజకీయాలలో హుజురాబాద్ ఉదంతం తాజాగా పెను సంచలనం రేకెత్తిస్తోంది. అనేక నెలల నిరీక్షణ తర్వాత భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం రెండు వారాల క్రితం తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవిని ఆర్ఎస్ఎస్ మూలాలు కలిగిన రామచంద్రావును నియమించిన విషయం విధితమే. ఈ పదవి కోసం మాజీ మంత్రివర్యులు... ప్రస్తుత ప్రస్తుత లోక్సభ సభ్యుడైన ఈటల రాజేందర్ తీవ్రంగా ప్రయత్నించారు. తెలంగాణ రాజకీయాలు గత కొన్ని నెలలుగా బీసీ నినాదం చుట్టూ చెక్కర్లు కొడుతున్న నేపథ్యంలో బిజెపి కేంద్ర నాయకత్వం తెలంగాణలో అదే సామాజిక వర్గానికి చెందిన నేతకు పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తుందని విస్తృతమైన ప్రచారం జరిగింది. ఇదే సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ ప్రస్తుతం కేంద్ర మంత్రి పదవిలో ఉండడంతో తనకు అధ్యక్ష పదవి లభిస్తుందని ఈటల రాజేందర్ చివరి నిమిషము వరకు నమ్మకంతో ఉన్నారు. అంతేకాకుండా తనకున్న లేటెస్ట్ పరిచయాలతో అధిష్టానం వద్ద పావులు కూడా కలిపారు. ఆయనతో పాటు మరో పార్లమెంటు సభ్యులు అరవింద్ కుమార్ సైతం పోటీ పడుతున్నప్పటికీ అధిష్టానం ఈటల రాజేంద్ర వైపు మొగ్గు చూపుతుందని రాజకీయ వర్గాలు భావించడం జరిగింది. చివరి నిమిషంలో కేంద్ర నాయకత్వం రామచంద్రరావు పేరును ఖరారు చేయడం వెనుక బండి సంజయ్ హస్తం ఉందని భావించిన ఈటెల రాజేందర్ అంతర్గతంగా రగిలిపోయినట్లు తెలుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా హుజురాబాద్ రాజకీయాలు రాష్ట్రస్థాయిలోనే కాకుండా... దేశ స్థాయి వరకు ఆకర్షిస్తుండడం ఇక్కడ గమనించవలసిన విషయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా చెలాయించిన కెసిఆర్ తర్వాత కేటీఆర్... హరీష్ రావుల స్థాయిలో రాజేందర్ తెలంగాణపై తనదైన ముద్రను లిఖించుకున్నారు అనడంలో అతిశయోక్తి లేదేమో. మాజీ ప్రధానమంత్రి... హుజురాబాద్ ప్రాంతానికి చెందిన స్వర్గీయ పీవీ నరసింహారావు ద్వారా హుజురాబాద్ పేరు ప్రఖ్యాతలు దక్షిణ భారతదేశంలోనే కాకుండా... జాతీయస్థాయిలో.. ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయిలో విస్తరించిన విషయం పాఠకులకు విధితమే. హుజురాబాద్ కమలాపూర్ అసెంబ్లీ స్థానాలలో నుండి ఏకంగా ఆరు పర్యాయాలు శాసనసభ్యులు గెలుపొందిన రాజేందర్ కెసిఆర్ ప్రభుత్వంలో ఒక వెలుగు వెలుగుతున్న క్రమంలో అనూహ్యంగా కెసిఆర్ ప్రభుత్వం ఆయనను మంత్రివర్గం నుండి తొలగించడం... వేను వెంటనే పార్టీ నుంచి బహిష్కరించడం వంటి సంఘటనలు సైతం తెలంగాణలోనే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. వివిధ కారణాలతో... ఆర్థికపరమైన భూ లావాదేవీల నేపథ్యంలో రాజేందర్ బిజెపిలో చేరాలని నిర్ణయించుకుని ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. లెఫ్ట్ భావజాలం కలిగిన రాజేందర్ మతతత్వ బిజెపి పార్టీలో చేరడం ఏమిటి అనే విమర్శలు కూడా అప్పట్లో వెల్లువెత్తాయి. అయినప్పటికీ కూడా ప్రతిదానికి తన స్థాయిలో సమాధానాలు ఇచ్చుకుంటూ ఆ పార్టీలో ఇమిడి పోవడానికి నిర్ణయించుకొని నెమ్మది నెమ్మదిగా తన స్థానాన్ని బిజెపిలో ఈటల సుస్థిర చేసుకున్నారు. అనంతరం హుజురాబాద్ అసెంబ్లీ స్థానానికి జరిగిన బై ఎలక్షన్స్ లో రాజేందర్ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ... బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందడం ద్వారా రాష్ట్ర రాజకీయాలలో పెను సంచలనం సృష్టించారు. ఆ ఎన్నికలలో రాజేందర్ గెలవడం సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని... కేంద్ర మంత్రి అమిత్ షాను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఈ విజయం ఒక రకంగా కేంద్ర పెద్దలు ఆయనను అక్కున చేర్చుకునే స్థితికి దారి తీసింది. కానీ తెలంగాణలో గల కొంతమంది బిజెపి పెద్దలను కలవరపరిచినట్లు ఊహాగానాలు వెలువడ్డాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో గత అసెంబ్లీ ఎన్నికలలో ఈటల రాజేందర్ తన బలాన్ని అతిగా ఊహించుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్న నియోజకవర్గంలో ఆయనకు ప్రత్యర్థిగా రదిగడంకి దిగడం... అదేవిధంగా తన సుస్థిర స్థానమైన హుజురాబాద్ నుండి కూడా పోటీ చేయడం తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ఆసక్తిని రేపింది. కానీ అనూహ్యంగా రాజేందర్ రెండు ప్రాంతాలలో ఓటమి పాలు కావడం ఆసక్తికరమైన పరిణామం. వాస్తవానికి బిజెపి సిద్ధాంతాల ప్రకారం ఒక నాయకుడిని రెండు ప్రాంతాలలో పోటీల్లో దింపడం అనేది గతంలో ఎన్నడూ జరగలేదు. ఆ తర్వాత పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేసే అవకాశాన్ని కేంద్ర బిజెపి నాయకత్వం ఆయనకు కల్పించింది. వాస్తవంగా బిజెపి కేంద్ర పెద్దలు ఈ స్థానాన్ని ఆయనకు కట్టబెట్టడం సాహసమనే చెప్పాలి. ఎందుకంటే దేశంలో అత్యధిక ఓటర్లు కలిగిన పార్లమెంటు స్థానం ఇదొక్కటే అయినప్పటికీ ఆ స్థానం నుండి సాహసం చేసి రాజేందర్ ను రంగాల్లోకి దింపగా... కేంద్ర పెద్దలు ఊహించని మెజారిటీతో ఈటెల మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యునిగా భారీ మెజారిటీతో గెలుపొందడం సంచలనం సృష్టించింది. అలా కాలం పరిగెడుతున్న సమయంలో తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవికి ఖాళీ ఏర్పడడంతో ఆ పదవిపై ఈటల రాజేందర్ దృష్టిసారించి... కేంద్ర పెద్దలతో తనకు ఏర్పడిన పరిచయాలతో ఆ పదవిని కైవసం చేసుకోవడానికి కొంతకాలంగా విశ్వ ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. తెలంగాణ రాజకీయాలు బీసీ నినాదం చుట్టూ పరిభ్రమిస్తుండడంతో... అదే సామాజిక వర్గానికి చెందిన తనకు ఆ పదవి అధిష్టానం కట్టబెడుతుందని ఆయన భావిస్తూ వచ్చారు. తనకు బీసీ ప్రత్యర్థిగా ఉన్నటువంటి బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవి దక్కడంతో... ఆయన నుండి పోటీ ఉండదని... ఎంపీ అరవిందుతో పోల్చుకుంటే అధిష్టానం తనకే ఆ పదవి దక్కుతుందని రాజేందర్ గట్టి నమ్మకంతో ఉన్న తరుణంలో అనూహ్యంగా కేంద్ర పెద్దలు రామచంద్రరావును తెలంగాణ బిజెపి అధ్యక్షునిగా నియమించడంతో... బండి సంజయ్ వల్లనే తనకు ఈ కీలక పదవి దక్కలేదని ఈటల ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మొన్నటికి మొన్ననే తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవి భర్తీ అయిన రెండు వారాలలోనే ఈటల రాజేందర్ ఈరోజు అనగా జూలై 19 శనివారం రోజు బండి సంజయ్ పై... అంటే దాదాపుగా బిజెపి పై తిరుగుబాటు చేసే స్థాయిలో విమర్శలు గుప్పించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో పెను సంచలనం సృష్టించింది. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట వీణవంక ఇల్లంతకుంట చల్లూరు వావిలాల హుజురాబాద్ కమలాపూర్ తదితర ప్రాంతాలకు చెందిన బిజెపి క్యాడర్ ( ఈటెల వర్గం ) వందల సంఖ్యలో హైదరాబాదులోని షామీర్పేటలో గల ఈటల రాజేందర్ నివాసానికి తరలి వెళ్లి ఆయనతో దాదాపు మూడు గంటల పాటు సమావేశమయ్యారు. బిజెపిలో తమకు అంతగా ప్రాధాన్యత లభించడం లేదని... తమను ఈటల వర్గంగా భావిస్తూ చిన్న చూపు చూస్తున్నారని.. ఇలాంటి స్థితిలో తాము పార్టీలో ఉండలేమంటూ తమ అధినేత ఈటల రాజేంద్ర ముందు గోడు వెళ్ళబోసుకున్నారు. హుజురాబాద్ ప్రాంతానికి చెందిన క్యాడర్ను రాజేందర్ స్వయంగా షామీర్ పేటకు పిలిపించుకున్నాడు? లేక క్యాడరే స్వయంగా ఆయనను కలుసుకోవడానికి శామీర్పేటకు తరలి వెళ్లిందా అనే విషయం ప్రశ్నార్థకం. అయితే ఇక్కడ ప్రస్తావించవలసిన విషయం ఏమిటంటే క్యాడర్ ఎంతగా రెచ్చిపోయి.. పరోక్షంగా బండి సంజయ్ ని దృష్టిలో పెట్టుకుని విమర్శలు చేసినను.. బుజ్జగించి నేనున్నానులే అని చెప్పకుండా రాజేందర్ తీవ్రస్థాయిలో పేరు పెట్టకుండా కేంద్రమంత్రి బండి సంజయ్ పై నిప్పుల వర్షం కురిపించడం ఇప్పుడు తెలంగాణ బిజెపిలో ప్రకంపనలు సృష్టిస్తోంది. తాను పరిధిలో దాటి విమర్శలు చేస్తే క్రమశిక్షణ కలిగిన బిజెపిలో ఎలాంటి పరిణామాలు ఉత్పన్నమవుతాయో తెలిసి కూడా రాజేందర్ బండి సంజయ్ పరిధిలో దాటి విమర్శలు చేయడం వెనుక అంతర్దానం ఏమిటి? తనకు తానుగానే స్టేట్ అధ్యక్ష పదవి లభించలేదనే అక్కసుతోనే రాజేందర్ ఈ విమర్శలు చేశాడా? లేక బిజెపిలో బండి సంజయ్ ప్రత్యర్థులు ఎవరైనా ఈటల ద్వారా ఈ విమర్శలు చేయించారా అనేది ముందు ముందు తెలుస్తుందేమో. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకునే మనస్తత్వం తనది కాదని... శాసనసభ్యునిగా... కీలకమైన మంత్రి పదవులు నిర్వహించడం ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రతి ఊరు... ప్రతి పల్లె తనకు తెలుసునని... మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో 50 వేల మెజారిటీ బండి సంజయ్ కి రావడానికి తనకే ముఖ్య కారణం అని మంత్రి పేరు ప్రస్తావించకుండా షామీర్పేటలో తన అనుచరులను ఉద్దేశించి రాజేందర్ పేర్కొనడం సంచలనం సృష్టించింది. అక్కడితో ఆగకుండా షామీర్ పేట హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తలకు కేంద్ర బిందువు అని... ఇక్కడినుండే రాజకీయాలు నిర్వహిస్తానని ఈటల నొక్కి ప్రస్తావించడం గమనార్హం. ఇప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్నటువంటి మాజీ ఎంపీటీసీలు... మాజీ కౌన్సిలర్లు... మాజీ సర్పంచులు... మాజీ మున్సిపల్ చైర్మన్ లు తన వల్లనే పదవులు పొద్దడం జరిగిందని... త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తన వారే మళ్లీ విజయం సాధిస్తారనే రీతిలో ఈటల రాజేందర్ పేర్కొనడం సంచలనం రేపుతుంది. దీనిని బట్టి చూస్తే స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికలలో తన వర్గం వారిని గెలిపించుకొని... వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ హుజురాబాద్ శాసనసభ్యులుగా పోటీ చేయాలనే ఉద్దేశంలో ఈటల రాజేందర్ ఉన్నట్లు ఈరోజు షామీర్పేటలో జరిగిన పరిణామాలను బట్టి అర్థమవుతున్నది. కేంద్రంలో బండి సంజయ్ కి మంచి పట్టు ఉన్న సంగతి తెలిసినప్పటికీ ఆయన పేరు ప్రస్తావించకుండా ఖబర్దార్... జాగ్రత్త అనే రీతిలో ఈటెల వ్యాఖ్యానించడం వెనుక బలమైన శక్తులు ఏమైనా ఉన్నాయా అనే రీతిలో క్యాడర్ చర్చించుకుంటుంది. హుజురాబాద్ ప్రాంత ఈటల రాజేందర్ వర్గం షామీర్పేటకు శనివారం వెళ్లడానికి కొన్ని గంటల ముందుగా ఆయన అనుచరుడైన బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు గౌతమ్ రెడ్డి పార్టీ పదవికి... బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం హుజురాబాద్ పాత తాలూకాలో సంచలనం సృష్టించింది. బండి సంజయ్ తో ఢీకొంటే కేంద్ర నాయకత్వం అంతగా పట్టించుకోదని రాజేందర్ భావించి ఈ విమర్శలు చేశాడా? ఒకవేళ కేంద్ర నాయకత్వం పట్టించుకుంటే ఆయన ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే ఎంచుకొని తీవ్రమైన ఈ ఆరోపణలు చేశాడా అనేది అంతుచిక్కని వ్యవహారంగా తయారైంది. ఏదిఏమైనా ప్రస్తుతానికి హుజురాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ చాలా స్పష్టంగా రెండు ముక్కలైందని చెప్పక తప్పదు. ఈ విషయంలో... ఈటల రాజేందర్ సృష్టించిన అలజడిలో కొత్తగా పార్టీ పగ్గాలు చేపట్టిన రామచంద్రరావు ఎలాంటి ముగింపు పలుకుతారో వేచి చూడవలసి ఉంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి రెండు వర్గాలుగా విడిపోవడంతో రాబోయే స్థానిక సంస్థలలో బిజెపి ఓట్లు చీలిపోతాయని... తద్వారా తాము లబ్ధి పొందుతామని ఇటు కాంగ్రెస్... అటు టిఆర్ఎస్ పార్టీలో లెక్కలు వేసుకుంటున్నాయి. అంతేకాకుండా అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా టిఆర్ఎస్... కాంగ్రెస్ పార్టీలు నియోజకవర్గంలో పావులు కదపడానికి అప్పుడే సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.





# క్యూర్ ఎస్ఎంఎ ఇండియా 3వ ఎడిషన్ రన్ ప్రకటన

- ఆగస్టు 10న గచ్చిబౌలి స్టేడియంలో స్పైనల్ మస్కులర్ అట్రోఫీ కోసం రన్
- మద్దతు తెలిపిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

ప్రజారోగ్య కార్యక్రమం క్యూర్ ఎస్ఎంఎ ఇండియా 3వ ఎడిషన్ రన్ ప్రకటనకు తన మద్దతు ఉంటుందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి తెలిపారు. స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్ఎంఎ) బారిన పడిన కుటుంబాలను ఆదుకోవడానికి అంకితమైన తల్లిదండ్రుల నేతృత్వంలోని లాభాపేక్షలేని సంస్థ క్యూర్ ఎస్ఎంఎ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆగస్టు 10 ఆదివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో 3వ ఎడిషన్ రన్ ఫర్ ఎస్ఎంఎ 2025ను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్ తో కలిసి విలేకరుల సమావేశంలో రన్ ఫర్ ఎస్ఎంఎ అధికారిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ ముఖ్యమైన ప్రజారోగ్య అవగాహన కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో సీనియర్ జెనెటిస్ట్ పీడియాట్రిషియన్ డాక్టర్ రాధా రమా దేవి, మాజీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ గిరిరాజ్ చందక్, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ అండ్ క్యూర్ ఎస్ఎంఎ ఇండియా సొసైటీ సిఈఓ నవేద్ ఆలం ఖాన్, ట్రస్టీలు శ్రీలక్ష్మి అర్చన ప్రతినిధులు గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిసి ఎమ్మెల్యేలను అవమానించిన రేవంత్ క్షేమాపణ చెప్పాలి







- బట్టలు ఉతికేవాళ్ళు,చేపలు పట్టే వాళ్ళు అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడడం అహంకారమా.. అహంభావమా..
- కెసిఆర్ మీద విషం కక్కడానికి ఇన్ని కోట్ల ఖర్చు ఇంత హంగామానా.
- రేవంత్ పర్యటనవల్ల ఉమ్మడి జిల్లాకు ఒరిగింది ఏమి లేదు.
- రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నిరంజన్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదు.
- జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ జూలై 19**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు 12వార్డ్ (రాజానగరం)లో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి స్వగృహంలో జరిగింది ఈ సమావేశంలో గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ కలసి మాట్లాడారు రేవంత్ రెడ్డి పర్యటన కేవలం కె సి ఆర్ ని జిల్లా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని విమర్శించడం తప్ప జిల్లాకు ఒక్క అభివృద్ధి పథకం మంజూరు చేయక పోవడం సిగ్గుచేటని విమర్శించారు కె సి ఆర్ హయాములో కల్వకుర్తి,నెట్టెంపాడు,భీమా,కోయిల్ సాగర్ పెండింగ్ పనులు పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు సాగు నిరందించిన ఘనత కె సిఆర్ ది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ది అని 90శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 10శాతం పూర్తి చేయలేని సీఎం కి మా నాయకులను విమర్శించే నైతిక హక్కు ఎక్కడిది అని ప్రశ్నించారు కేవలం 25వేల కోట్లు కేటాయించలేని ముఖ్యమంత్రి జిల్లా నేతలు ఉత్సవిగ్రహాలుగా మిగిలి పోయారని అన్నారు నిండు సభలో బిసి మంత్రి వాకిటి శ్రీహరిని చేపలు పట్టుకునే వ్యక్తిని మంత్రిని చేసాను అని బట్టలు ఉతికే శంకర్ ను ఎమ్మెల్యే ను చేశానని మాట్లాడం సీఎం అహంకారానికి,అహంభావానికి నిదర్శనం అని వెంటనే బిసి బిడ్డలకు క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు 10ఏండ్లు సుపరిపాలన అందించిన మా నాయకుడు కెసిఆర్ ని తూలనాడడాన్ని ప్రజలు అసహ్యించు కుంటున్నారని ఇకనైనా సీఎం భాషతీరు మార్చుకోవాలని హితవు పలికారు. నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందించారని,చెరువుల పునరుద్ధరణ చేశారని,రోడ్ల విస్తరణ , ఐ.టి హబ్,అనేక విద్యాలయాలు స్థాపించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. వాకిటి శ్రీధర్,రమేష్ గౌడ్ మాట్లాడుతూ సి.ఎం అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారు అని రైతు భరోసా,రుణ మాఫీ 40శాతం కూడా ఇవ్వకుండా పూర్తి చేశామని అనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళకు 2500,ఆసరా పింఛన్లు 4000,నిరుద్యోగులకు భృతి,విద్యార్థినులకు స్కూటీలు,తులం బంగారం వంటి హామీలు అమలు చేసిన తర్వాత ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయ దుందుభి మోగిస్తోంది అని అన్నారు. ఈ సమావేశములో గ్రామ పార్టీ అధ్యక్షులు స్టార్ ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి మాజీ కౌన్సిలర్స్ బండారుకృష్ణ,నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్,స్టార్రహీమ్, మురళిసాగర్,డాక్టర్ డ్యానియల్,సతీష్,బాలరాజు, నందిమల్ల.సుబ్బు,మునికుమార్,ఏ కె పాషా,రామకృష్ణ, అనపటి రాము,గ్రామ నాయకులు బుచ్చిబాబు, కుమ్మరి సత్యన్న,చంద్రయ్య,వెంకటేష్,రంజిత్,రఘు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాము యాదవ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు

- విద్యా ఉద్యోగ చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి
- కొత్తకోట క్యూఆర్ ఫంక్షన్ హాల్ దేవరకద్ర నియోజకవర్గస్థాయి బీసీ కులాల ఐక్యవేదిక రౌండ్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు






**కొత్తకోట సిటీ టైమ్స్ జూలై 19:**

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో గౌనికాడి రాములు యాదవ్ అధ్యక్షతన క్యూఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన దేవరకద్ర నియోజకవర్గస్థాయి బీసీ కుల సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా విజయ్ కుమార్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రిటైర్డ్ విద్యాశాఖ అధికారి మరియు వేణుగోపాల్ మాజీ జడ్పిటిసి చిన్నచింత కుంట, రాజేష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి భూత్పుర్ మండలం విశిష్ట అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తరువాతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని,అమలు కాని హామీలు, ఆర్డినెన్స్‌ల పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తే తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమం చేపడతామని,తమిళనాడు తరహాలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావాలంటే ఈ అంశాన్ని రాజ్యాంగం 9వ షెడ్యూల్‌లో చేర్చేలా పార్లమెంటు ద్వారా చట్టం రూపొందించేందుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని,స్థానిక సంస్థలలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ సవరణ చేయకుండా శాసనసభలో మరియు పార్లమెంటులో ఎలాంటి చర్చ చేయకుండా బిల్లు పెట్టకుండా కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరగదని 42 శాతం రిజర్వేషన్ విద్యా ఉద్యోగ రంగాలతో పాటుగా చట్టసభలలో రిజర్వేషన్ పార్లమెంట్ ద్వారా చట్టం చేసినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ ప్రతినిధులు ముక్తకంఠంతో ప్రతిఘటించారు. బీసీలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై రాష్ట్రంలో జరిగినటువంటి దాడిని తీవ్రస్థాయిలో బిసి సమాజం వ్యతిరేకిస్తుందని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా బీసీలకు రక్షణ చట్టం తేవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటన్న గౌడ్ యాదగిరి మాజీ వార్డు సభ్యులు, తిరుపతయ్య వాల్మీకి మూసాపేట మండల బీజేపీ అధ్యక్షులు, సిటీకేబుల్ బాలు బిజెపి ప్రధాన కార్యదర్శి కొత్తకోట సురేష్ గౌడ్ కార్యదర్శి కొత్త గంగాధర్ దేవరకద్ర గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్ లాల్కోట రవి రాజేందర్ ఘటన మూర్తి కిషన్ నాయక్ టీడీపీ రమేష్ చారీ రామచంద్రయ్య దోళ్లు మన్యం సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, బి సి ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య యాదవ్,శేఖర్ నాయడు, వెంకటేష్, రామకృష్ణ వడ్డెర సంఘం జిల్లా నాయకులు అజ్జకొల్లు, బుచ్చన్న మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ ఉషన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## దమ్మాయిగూడ మున్సిపల్ ప్రజలకు
# బోనాల పండుగ శుభాకాంక్షలు

**దమ్మాయిగూడ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి**

**దమ్మాయిగూడ, జులై 19, (సిటీ టైమ్స్):**



దమ్మాయిగూడ మున్సిపల్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు. అనంతరం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ సికింద్రాబాద్ ఉమ్మడి పట్టణంలో జరుపుకునే ఒక హిందూ పండుగ బోనాల పండుగ. ఇది ఆషాడ మాసంలో వచ్చే బోనాల పండుగ సందర్భంగా మహంకాళి దేవతకు అంకితం చేయబడింది. తదనంతరం పట్టణంలోని వివిధ కాలనీలలో జరుపుకునే పండుగ బోనాలు పండుగ. ఈ పండుగలో స్త్రీలు బోనం అని పిలవబడే నైవేద్యాలను ఒక కుండలో వండి వాటిని తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి దేవతలకు నైవేద్యం సమర్పిస్తారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ బోనాలు ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి వేప కొమ్మలతో వీర గోళాలతో శివసక్తులతో పోతరాజు వేషాలతో అమ్మవారికి బోనాలు సమర్పించాలని సమర్పించాలంటూ కోరుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ అమ్మవారికి వేడుకుంటూ, అమ్మవారి ఆశీస్సులు అందరికీ అందించాలని వేడుకున్నారు.

# హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణ స్వీకారం



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు
# సిట్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం
- గతంలో బీఎస్పీ అధ్యక్షుడిగా ప్రవీణ్
- ఫోన్ ట్యాప్ చేసిందని గతంలో ఆరోపణలు
- వాంగ్మూలం ఇవ్వాలన్న పట్టించుకోని ప్రవీణ్

**హైదరాబాద్, సిటీ టైమ్స్**



తెలంగాణను కుదిపేస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త పరిణామం చోటు చేసుకుంటుంది. మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. అయితే తమ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని చెప్పగా.. ఆయన స్పందించలేదని తెలుస్తోంది. తనకు సిట్ నుంచి నోటీసులు అందాయన్న విషయాన్ని ప్రవీణ్ కుమారే నేరుగా ట్విటర్‌లో తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ఉన్న సమయంలో తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందంటూ ఆయన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతున్న విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి గతంలో ఫిర్యాదు కూడా చేశారు. ఇదే విషయంలో జూలై 14న సిట్ ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు అందజేసింది. అయితే, ఇప్పటి వరకు ఆయన స్పందించలేదు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో వాంగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలంటూ సిట్ అధికారులు పేర్కొన్నారు. ఐపీఎస్‌గా 26 ఏళ్లపాటు సేవ అందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 2021, జూలై 20న స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకున్నారు. 1995 బ్యాచ్ ఐపీఎస్ అయిన ఆయన అడిషినల్ డీజీపీగా బాధ్యతలు కూడా నిర్వర్తించారు. జూలైలో వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించిన ఆయన ఆగస్టులో బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. 2023లో సిర్పూర్ అసెంబ్లీ స్థానానికి కూడా పోటీ చేశారు. 2024 మార్చి 16న బీఎస్పీకి రాజీనామా చేసి 18వ తేదీన బీఆర్ఎస్‌లో చేరారు. గతంలో ఇదే బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేయడంతో, ఇప్పుడు సిట్ అధికారులు వాంగ్మూలం ఇవ్వాలని పిలిచారు. ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉండటంతో తమ పార్టీకి వ్యతిరేకంగానే వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందన్న కారణంతోనే సిట్ కార్యాలయానికి వెళ్లడం లేదని తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటికే 600కు పైగా బాధితుల నుంచి సిట్ అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలతో పాటు పలువురు ప్రముఖులను కూడా సిట్ ప్రశ్నించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును కూడా సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.







# నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా స్థానిక ఎన్నికల్లో గెలుపు బిజెపీదే

**- బిజెపి నాయకులు డాక్టర్ ఎస్. ప్రకాష్ రెడ్డి,కొప్పు భాష**

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ జూలై 19**

శనివారం రోజు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై వనపర్తి జిల్లా స్థాయి కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథి హాజరైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నరగా స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిన రేవంత్ రెడ్డకి కోర్టు మెట్టికాయలు వేస్తే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు సన్నద్ధమవుతుందని స్థానిక ఎన్నికలపై బిజెపి శ్రేణులను కార్యోన్ముఖులను చేయడానికి కార్యాశాలను జరుగుతుందని వార్డు మెంబర్ సర్పంచి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నిక ఏదైనా బిజెపి అన్నిస్థానాలలో అభ్యర్థులను పోటీకి నిలబెట్టాలని ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ ఏదైనా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎంపిక చేసి అభ్యర్థిగా నిలబెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పదకొండు యేళ్ళలో పేదలకు ఉచిత రేషన్ సన్న బియ్యం ఉజ్వల సిలిండర్లు సిసి రోడ్లు ఎల్ఇడి బల్బులు రైతు వేదికలు హరితహారం ద్వారా మొక్కల నాటే కార్యక్రమం ఉపాధి హామీ పథకం వైకుంఠధామాలు స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణం విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తుల వారికి బ్యాంకు రుణాలు ముద్రా రుణాలు వీధి వ్యాపారులకు స్వనిధి రుణాలు పీఎం శ్రీ ద్వారా పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబు సౌకర్యాలు గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామీణ రహదారులు జాతీయ రహదారులు బేటి పడావో బేటి బచావో సుకన్య సమృద్ధి యోజన జీరో అకౌంట్ లు 14& 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామపంచాయతీ కార్మికులకు & సర్పంచులకు జీతాలు గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణాలు ఇలా అనేక సంక్షేమ పథకాలను గడప గడపకుకు తిరిగి బిజెపికి మద్దతు కూడగట్టినప్పుడే బిజెపి అభ్యర్థి గెలిచే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. మరో ముఖ్య అతిథి ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు సంస్థాగత ఎన్నికల జిల్లా ప్రభారీ కొప్పు భాషా మాట్లాడుతూ అబద్ధపు అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా ఇవ్వాల్సిందేనని బీసీ రిజర్వేషన్లు రిజర్వేషన్లపై తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కార్యరూపం దాలిస్తే బీజేపీ మద్దతుతోనే సాధ్యమైందని అలా కాని పక్షంలో 42% రిజర్వేషన్ల పేరుతో బీసీలను మభ్య పెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దోషిగా నిలబెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ కార్యకర్తలను తరిమి తరిమి కొట్టేలా ప్రజలందరిని జాగృతం చేయాలని గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడిన 63,000 మంది ఓటర్లను గడపగడపకు వెళ్లి కలిసి మరొక మారు మోదీ కి మద్దతుగా నిలబడి గ్రామాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరద్వప్రసాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, మహిళా మోర్చా రాష్ట్ర సాహకోశాధికారి జ్యోతి రమణ,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేలమ్మ,జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, సుమిత్రమ్మ, ఏ సీతారాములు,ఆర్ వెంకటేశ్వర్,రెడ్డి,కోశాధికారి బాశెట్టి శ్రీనివాసులు జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా అధికార ప్రతినిధులు గజరాజుల, తిరుమలేష్,గోర్ల బాబురావు,మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, గంధం ప్రవీణ్ ,మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము,ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్,సత్యనారాయణ, పి బాలరాజు, అజయ్ గౌడ్, భగవంతు,యాదవ్ మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, వెంకటేష్,తిరుపతిరెడ్డి,బుచ్చిబాబుగౌడ్,చెన్నయ్య, క్రాంతి నాయుడు,బాలు నాయక్,మోర్చాల నాయకులు వెంకట్రాంరెడ్డి,కాటమోని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**- స్లమ్ లతో పాటు గృహాలు, అపార్ట్మెంట్ లు యాంటి లార్వా ఆపరేషన్ లు చేపట్టాలి**

**- మూసి, జలాశయాలలో దోమల వృద్ధి జరగకుండా చూసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలి**

**- డెంగ్యూ నిర్ధారణకు ఎలిసా పరీక్ష తప్పనిసరి.**

**- సమావేశంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్**



**హైదరాబాద్, జులై19, (సిటీ టైమ్స్):**

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో డెంగ్యూ ప్రబలకుండా యుద్ధప్రాతిపదికన పకడ్బందీ చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం గ్రేటర హైదరాబాద మున్సిపల్ కార్పొరేషన్ (జి హెచ్ హెమ్ సి) ప్రధాన కార్యక్రమంలో హెల్త్ అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు .స్లమ్ లతో పాటు గృహాలు, అపార్ట్మెంట్ లకు వైద్యాధికారులు స్వయంగా వెళ్ళి ప్రజా భాగస్వామ్యం తో మంచినీరు నిల్వ ఉండి దోమల వృద్ధి చెందే ప్రదేశాలను యాంటి లార్వా ఆపరేషన్ లు చేపట్టాలన్నారు. డెంగ్యూ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. వచ్చే వారం పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి దోమలను వృద్ధి జరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహంలో ప్రతి వారం క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. మూసి, జలాశయాలలో దోమల వృద్ధి జరగకుండా చూసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు యు పి హెచ్ దవాఖానాలను ప్రతిరోజూ సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని ఆయన ఆదేశించారు.

**డెంగ్యూ నిర్ధారణకు ఎలిసా పరీక్ష తప్పనిసరి**

జ్వర పీడితులకు డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు విరివిగా నిర్వహించాలని చెప్పారు. పాథాలజీ ల్యాబ్ రాపిడ్ పరీక్షల ద్వారా డెంగ్యూ గుర్తించడానికి వీలు లేదు. తప్పనిసరిగా ల్యాబ్ లను సందర్శించాలని ఆదేశించారు. తిరుగువైద్యులు ఎలిసా పరీక్ష ద్వారానే డెంగ్యూ నిర్ధారణ చేయాలన్నారు. డెంగ్యూ కేసులు నమోదైన కాలనీలను వైద్యులు తప్పనిసరిగా సందర్శించి ఆ కాలనీ ప్రజల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేయాలన్నారు ఎక్కువ కేసులు నమోదు అయిన పక్షంలో. ఫీవర్ సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. అనుమానితులకు విరివిగా పరీక్షలు చేయడంతో పాటు డ్రైడే యాక్టివిటీస్ తప్పనిసరిగా చేపట్టాలన్నారు. అనంతరం కమిషనర్ వారం రోజుల క్రితం నగరంలో ప్రారంభించిన రోడ్ సేఫ్టీ డ్రైవ్ పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. నగరంలో గుంతలు పూడ్చడం,క్యాచ్ పిట్స్, సెంట్రల్ మీడియం మరమ్మతు పై వివరాలు అడిగారు. మొత్తం 8 వేల గుంతలు గుర్తించగా 4500 గుంతలను పూడ్చివేశామనీ ఇంజనీరింగ్ అధికారులు చెప్పారు. వచ్చే వారంలోగా అన్ని పనులను పూర్తి చేయాలని చెప్పారు. అలాగే పెండింగ్ స్టార్మ్ వాటర్ డ్రైన్స్, సి ఆర్ ఎం పి, వాటర్ లాంగింగ్ పాయింట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాలా సర్వే సర్కిల్ ఏ ఈ లు క్రియాశీలంగా వ్యవ హరిస్తాయని 150 వార్డుల వారిగా సర్వే చేసేందుకు కసరత్తు జరుగుతున్నదని భవిష్యత్తు లో నాలా ప్రణాళిక కు ఉపయోగ పడుతున్నారు. మ్యాన్ హోల్స్, క్యాచ్ పిట్ ల లెక్కలు కూడా తీసుకోవాలన్నారు. నాలా మ్యాపింగ్ కూడా చేయడం జరుగుతుందనీ వరద నివారణలో జి హెచ్ ఎం సి ముఖ్య భూమిక ఉంటుందని అందుకు హైడ్రా సమన్వయం చేసుకొని ప్రజలు ఇబ్బందికి గురికాకుండా చూడాలన్నారు. సమావేశంలో సి ఈ సహదేవ్ రత్నాజర్, అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, పంకజ, గీతా రాధిక, జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్ హేమంత్ కేశవ్ పాటిల్ , హేమంత్ సహా దేవ్ రావు,, రవి కిరణ్ వెంకన్న సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ,ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర,జోనల్ ఎస్ ఈ లు అశోక్ రెడ్డి, చిన్న రెడ్డి, మహేశ్వర్వరెడ్డి, శంకర్ నాయక్ ఏ ఎం అండ్ హెచ్ ఓ లు ఎంట మాలోజీ, అధికారులు తదితరులు పాల్గొన్నా రు..



## సాయికిరణ్ రూ : 2.50 లక్షల ఎల్ వో సి అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**- మెరుగైన వైద్యం చేయించుకొని త్వరగా కోలుకోవాలని సూచించిన ఎమ్మెల్యే**

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జూలై 19**

వనపర్తి పట్టణం 13వ వార్డు రాంనగర్ కు చెందిన సాయి కిరణ్ కు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారంరూ .2లక్షల 50 వేల విలువగల ఎల్ వో సి నీ అందజేశారు. తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వపరమైన ఎల్ వో సి నీ మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కుటుంబ సభ్యులు కోరడంతో అందుకు సానుకూలంగా స్పందించి ఆయనా వైద్యం కోసం రూ . 2 లక్షల 50 వేల విలువగల ఎల్ వో సి నీ మంజూరు చేయించారు మంజూరైన ఆ ఎల్ వో సి నీ శనివారం హైదరాబాదులోని తన కార్యాలయంలో బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కుహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ జులై 19**

**గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన వనపర్తి మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్యకు ఎడమ కాలు తుంటిలో విరిగిపోయింది అప్పటికప్పడు వనపర్తి లోని సుధా నర్సింగ్ హోమ్ లో అత్యవసర చికిత్స పొందుతున్న ఆయనను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి పంపించారు ఈ క్రమంలో శనివారం బాధితుడు వెంకటయ్యకు శస్త్ర చికిత్స నిర్వహించారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అపోలో ఆసుపత్రికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు ఎలాంటి ఇబ్బందికి గురికాకూడదని ఆరోగ్య స్థితి కుదుటపడేంత వరకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని బాధితుడికి భరోసా ఇచ్చారు కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సాయి చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు**



## వామాక్షి విద్యానికేతన్ హైస్కూల్‌లో

# ఘనంగా బోనాల పండుగ

### హాజరైన స్కూల్ చైర్మన్ డాక్టర్ శ్రీశ్రీశ్రీ ప్రతాప దక్షిణమూర్తి దీక్షితులు

**- బోనాల విశిష్టత గురించి వివరించిన చైర్మన్**

**- అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**- పోతరాజు, అమ్మవారి వేషధారణలో స్టూడెంట్లు**

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

హైదరాబాద్ నల్లకుంటలోని వామాక్షి విద్యానికేతన్ హైస్కూల్‌లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ డాక్టర్ శ్రీశ్రీశ్రీ ప్రతాప దక్షిణమూర్తి దీక్షితులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ అన్నారు. ఈ పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఘనంగా జరుపుకుంటారన్నారు.అమ్మవారికి, ముఖ్యంగా మహంకాళి దేవికి నైవేద్యం సమర్పించే పండుగ అని తెలిపారు. బోనం అంటే భోజనం అని అర్థం అని, ఇది అమ్మవారికి సమర్పించే నైవేద్యం అని శ్రీశ్రీశ్రీ ప్రతాప దక్షిణమూర్తి దీక్షితులు విద్యార్థులకు వివరించారు. పాలు, బెల్లం, నూనెతో చేసిన పదార్థాలను కుండలో వండి, వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అలంకరించి సమర్పిస్తారని తెలిపారు. పంటలు బాగా పండాలని కోరుకుంటూ జరుపుకునే పండుగగా భావిస్తారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా గుర్తించిందని వివరించారు. ఇది ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. బోనాల పండుగ 18వ శతాబ్దంలో ప్రారంభమైనట్లు చారిత్రక కథనాలు చెప్తున్నాయని గుర్తు చేశారు. అనంతరం అమ్మవారికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాల పండుగలో పాల్గొన్నారు. బాలురు వేసిన పోతరాజు విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బాలికలు అమ్మవారి అలంకరణతో కనిపించారు. ఈ కార్యక్రమంలో వామాక్షి విద్యానికేతన్ హైస్కూల్ టీచర్లు, సిబ్బంది, స్టూడెంట్లు పాల్గొన్నారు.















www.citytimesnews.com
సిటీటైమ్స్
సినిమా ముచ్చట్లు
epaper.citytimesdaily.com

# గాయపడిన షారుక్ ఖాన్



బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన హీరోగా తెరకెక్కుతోన్న ‘కింగ్’ షూటింగ్‌లో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గాయానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు. అయితే, అత్యవసర చికిత్స నిమిత్తం షారుక్ అతని బృందం అమెరికా వెళ్లినట్లు ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా స్టంట్ చేస్తుండగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని వర్గాలు తెలిపాయి. దీంతో ప్రస్తుతం జరుగుతోన్న ‘కింగ్’ షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు కూడా వార్తలు వైరల్ అవుతున్నాయి. షారుక్ ఖాన్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ‘కింగ్’. యాక్షన్ కథా నేపథ్యంలో ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ ఆనంద్ రూపొందిస్తున్నారు. ఇందులో సుహానాకు తల్లి పాత్రలో రాణీ ముఖర్జీ కనిపించనున్నట్లు సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# రణ్‌వీర్‌కి జోడీగా శ్రీలీల?

అదిరిపోయే స్టెప్పులు.. సహజమైన నటనతో కుర్రకారుని ఉర్రూతలూగిస్తోంది అందాల తార శ్రీలీల. ప్రస్తుతం ‘జూనియర్’గా థియేటర్లలో సందడి చేస్తున్న ఈ భామ.. కోలీవుడ్, బాలీవుడ్ అంటూ ఇతర భాషల్లోనూ రాణించే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే శ్రీలీల.. కార్తిక్ ఆర్యన్‌తో కలిసి హిందీలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడామె మరో బాలీవుడ్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. కథానాయకుడు రణ్‌వీర్ సింగ్‌తో కలిసి ఆమె ఓ సినిమా కోసం జోడీ కట్టిందట. “బాబీ దేవోల్, రణ్‌వీర్ కలయికలో ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందుతుంది. ఈ యాక్షన్ చిత్రంలో కథానాయికగా శ్రీలీలను ఎంపిక చేసే పనిలో ఉంది చిత్రబృందం. ఇప్పటికే ఈ సినిమా కోసం కసరత్తులు మొదలెట్టారు రణ్‌వీర్, బాబీ. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంద”ని శ్రీలీల సన్నిహిత వర్గాలు తెలిపాయి.





# సీతగా సాయిపల్లవి

చిత్రపరిశ్రమలో ప్రస్తుతం అందరి దృష్టి ‘రామాయణ’ మీదే. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ కథానాయకుడు రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి జంటగా నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్‌ని, సీతగా సాయి పల్లవిని తీసుకోవడం వెనుక కారణాల్ని వెల్లడించారు క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ ఛబ్రా. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. “తన ప్రశాంతమైన వ్యక్తిత్వమే రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడానికి ముఖ్య కారణం. గొప్పగా నటించే నైపుణ్యం ఆయనలో ఉంది. సీత పాత్రలో నటించడానికి కూడా చాలా మందిని అనుకున్నాం. కానీ సాయిపల్లవిని మాత్రమే ఈ పాత్రకు ఎంపిక చేయడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఆమె గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. అందం కోసం సర్జరీలు చేయించుకోలేదు. సహజ అందమే బాగుంటుందని మా సినిమాతో సందేశమిచ్చినట్లు ఉంటుందని ఆమెను తీసుకున్నామ”ని తెలిపారు. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అర్థం చేసుకోలేకపోయారు

తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ వ్యాఖ్యాత, నటి అనసూయ భావోద్వేగానికి లోనయ్యారు. తన కుటుంబం ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఫ్యాన్స్ మీట్‌లో పాల్గొన్న ఆమె పర్సనల్, ప్రొఫెషనల్ జర్నీని గుర్తుచేసుకున్నారు. “ప్రతి ఒక్కరికీ సమస్యలుంటాయి. ఒక్కొక్కరిది ఒక్కో ప్రయాణం. ప్రస్తుతం నేను కావాల్సిన వస్తువులు కొనుకుంటున్నా. ఎక్కడికి కావాలంటే అక్కడకు వెళ్లగలుతున్నా. పెద్ద కారు, ఇల్లు.. ఇవన్నీ టీమ్ వర్క్‌తోనే దక్కాయి. మీరు (అభిమానులు) కూడా నా టీమ్. కుటుంబ సభ్యుల మోసం వల్ల నాన్న అప్పట్లో తనకంటూ కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టారు. హైదరాబాద్ రేస్ క్లబ్‌లో ట్రైనర్‌గా పని చేసేవారు. మాకు 12 గుర్రాలు ఉండేవి. రేస్ కారణంగా.. ఆర్థికంగా ఏ రోజు ఎలా ఉండేదో తెలియని పరిస్థితి. జీవితంలో స్థిరత్వం చాలా ముఖ్యం. నాన్న అది అర్థం చేసుకోలేకపోయారు. ముగ్గురూ కుమార్తెలమే కావడంతో అబ్బాయి పుట్టలేదన్న బాధ కూడా ఉండేది. నాన్నంటే నాకు ప్రేమ. ఆయన హ్యాండ్సమ్. ఆయన అందమే నాకు వచ్చిందనుకుంటున్నా.



# ‘గుంటూరు కారం’పై ట్రోల్స్



తన సినిమాల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటుంటారు నిర్మాత నాగవంశీ .ఆయన నిర్మించిన ‘కింగ్డమ్’ జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రమోషన్‌లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో నాగవంశీ పాల్గొన్నారు. అందులో మహేశ్ హీరోగా వచ్చిన ‘గుంటూరు కారం’ గురించి ప్రస్తావించారు. ఆ సినిమాపై ట్రోల్స్ ఎందుకు వచ్చాయో ఇప్పటికీ అర్థం కావట్లేదన్నారు. “మనకంతా తెలుసు అనుకుంటే అప్పటితో కెరీర్ ముగిసినట్లే. ఇండస్ట్రీలోని వారికి ప్రతి శుక్రవారం ఓ సర్‌ప్రైజ్ ఉంటుంది. అది మన సినిమా అయినా.. వేరే వాళ్ల సినిమా అయినా ఏదో ఒకటి నేర్పుతుంది. ఈ మధ్య కాలంలో ‘లక్కీ భాస్కర్’ నేను అనుకున్నంత రెవెన్యూ చేయలేకపోయింది. అది నాకు ఒకరకంగా సర్‌ప్రైజే. అలాగే ‘గుంటూరు కారం’ని ఫస్ట్‌డే, సెకండ్‌డే బాగా ట్రోల్ చేశారు. అంత ట్రోలింగ్ ఎందుకు చేశారో నాకు అర్థం కావట్లేదు. ఆ సినిమాను మేం ఎక్కువగా ప్రేమించామేమో తెలియదు. తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యాక ఎక్కడా కూడా ఆ చిత్రం బాలేదు అని టాక్ రాలేదు. అందులో ట్రోల్ చేయాల్సినంత స్టఫ్ ఏముందో నాకు అర్థం కాలేదు. గత రెండు సంవత్సరాల్లో ఈ రెండు సినిమాలే నాకు సర్‌ప్రైజ్‌లు ఇచ్చాయి” అని చెప్పారు.

# దీన్ని ఎవరూ ఊహించి ఉండరు

నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం ‘రామాయణ’ . భారీస్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి స్వరాలు అందించనున్నారు ఏఆర్ రెహమాన్ . తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ గ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. “రామాయణ’ మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే ‘దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా’ అని అడుగుతారు.



# ఆ జ్ఞాపకాలే ‘ఏ.ఐ.ఆర్’



మా కథని మాకు మళ్లీ చెప్పినట్టు ఉందని, మా జీవితంలోని ఇంటర్ మీడియట్ రోజుల్ని మరోసారి తెరపై చూసుకున్నామని చాలా మంది ఫోన్లు చేస్తున్నారు. తెలియని వాళ్ల నుంచి కూడా సందేశాలు, కాల్స్ వస్తున్నాయి. ఈ స్పందన ఎంతో తృప్తినిచ్చింది. కథ రాసుకున్న తర్వాత నిర్మాతలు సూర్య వాసుపల్లి, సందీప్‌రాజ్‌లకు, ఈటీవీ విన్ బృందానికి చెబుతున్నప్పుడు ప్రతి ఒక్కరూ కనెక్ట్ అయ్యేవారు. మాకూ ఇలా జరిగిందంటూ వాళ్ల అనుభవాల్ని తిరిగి కథలుగా చెప్పేవారు. ఇంతగా కనెక్ట్ అవుతున్నారేమిటి, ఆ స్థాయిలో ఈ కథని తెరపైకి తీసుకురాగలనా అని అప్పుడప్పుడూ నాకే భయం కలిగేది. కానీ నిర్మాతలు, ఈటీవీ విన్ సహకారంతో నేను అనుకున్నదానికంటే ఘనంగా ఈ సిరీస్ సిద్ధమై ప్రేక్షకుల ముందుకొచ్చింది. సీనియర్ నటులు సునీల్‌తోపాటు, ఇతర నటులు, సాంకేతిక బృందం గొప్ప పనితీరుని కనబరిచింది.

# రెమ్యునరేషన్‌లో అమితాబ్ టాప్

ఇండియాలో సూపర్ పాపులర్ టీవీ రియాలిటీ షోల్లో టాప్‌లో ఉంటుంది కౌన్ బనేగా కరోడ్‌పతి . 16 సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకొని ఇక 17వ సీజన్ మరోసారి టీవీల్లో సందడి చేసేందుకు రెడీ అవుతోంది. అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ షోకు ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా కొత్త సీజన్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. 17వ సీజన్‌కు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న బిగ్ బీ కేవలం వారానికి ఏకంగా రూ.25 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడని ఇన్‌సైడ్ టాక్. వారంలో ఐదు ఎపిసోడ్స్‌కుగాను ఒక్కో ఎపిసోడ్‌కు రూ.5 కోట్ల చొప్పున రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్టు నేషనల్ మీడియాలో ఓ కథనం ఇప్పుడు రౌండప్ చేస్తోంది. దీంతో అమితాబ్ బచ్చన్ ఇండియాలో అత్యధికంగా రెమ్యునరేషన్ తీసుకుంటున్న టెలివిజన్ హోస్ట్‌గా నిలిచారు.గతంలో బిగ్ బాస్ ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన వీకెండ్ వార్ ఎపిసోడ్స్‌కు సల్మాన్ ఖాన్ అత్యధికంగా రూ.24 కోట్లు అందుకున్నాడు.



Printed, Published and Owned by **B.PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**